
# జగనన్న ఇళ్లల్లో కూల్ రూఫ్ టెక్నాలజీ

- ప్రయోగాత్మకంగా అమలుకు నిర్ణయం
- రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పరిశీలన
- ఈ టెక్నాలజీతో ఉష్ణోగ్రతలు తగ్గుదల
- ఏపీ రోల్ మోడల్‌గా నిలిచిందని బీఈఈ ప్రశంస




**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్ర గృహ నిర్మాణ రంగంలో మరో మైలు రాయి చోటుచేసుకుంది. ఇంధన సామర్ధ్య చర్యల అమలుకు ఇప్పటికే ఈఈఎస్ఎల్‌లో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎంవోయూ కుదుర్చుకుని వైయస్సార్ జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్లకు ఇంధన సామర్థ్య ఉపకరణాలు అందించే బృహత్తర కార్యక్రమం దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ఈక్రమంలోనే తాజాగా జగనన్న కాలనీల్లోని ఇళ్లకు కూల్ రూఫ్ టెక్నాలజీతో ఇంటిలోపల ఉన్న ఉష్టోగ్రతలను తగ్గించే సాంకేతికతను గృహ నిర్మాణ సంస్థ అందిపుచ్చుకోనంది. ఈక్రమంలోనే వైయస్సార్ జగనన్న కాలనీ ఇళ్లలో ఒకవైపు యుద్ధ ప్రాతిపదికన ఎనర్జీ ఎఫిషియెన్సీతో పాటు ఆధునిక సౌకర్యాలతో కూడిన హౌసింగ్ ఎలక్ట్రిఫికేషన్‌కు సంబంధించిన భారీ ప్రాజెక్టను అమలు చేయడం కోసం బీఈఈకు ఇంధన శాఖ మద్దతు ఇచ్చింది. అందుకు ఏపీ ప్రభుత్వం తరపున గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అయజ్ జైన్ బీఈఈ, ఈఈఎస్ఎల్‌కి కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలో ఇంధన సామర్థ్యానికి రెండు ధృఢమైన ఛాంపియన్‌లుగా ఉన్న బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్)లు రాష్ట్ర ప్రభుత్వంతో పొత్తుపెట్టుకుని రాష్ట్ర గృహనిర్మాణ రంగాన్ని దేశ చరిత్రలోనే గుర్తుండిపోయేలా నిర్మించేలా పనిచేస్తున్నాయి.

### కూల్ రూఫ్‌పై రాష్ట్రంలో పరిశీలన

గృహ నిర్మాణ శాక జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇళ్లను జాతీయ స్థాయిలో ఇంధన సమర్థవంతమైన ఇళ్లుగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే తాజాగా కూల్ రూఫ్ టెక్నాలజీని తీసుకొచ్చే ఆలోచన చేసిన నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వినూత్న డ్రైవ్‌ను ప్రారంభించింది. బీఈఈ యొక్క ఎకో నివాస్ సంహిత కార్యక్రమం కింద పైలట్ ప్రాజెక్ట్‌గా "కూల్ రూఫ్ అడాప్షన్" కార్యక్రమాన్ని చేపట్టింది. ఈసింపోజియంలో ఇండో స్విస్ బిల్డింగ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్ట్ (బీఈఈపీ) అధికారులు రాష్ట్రంలో గణనీయమైన విద్యుత్ పొదుపును సాధిస్తూనే గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడం మరియు విద్యుత్ బిల్లులను కొంత వరకు తగ్గించడంలో సహాయపడేలా చర్యలు చేపడుతున్నారు. ఏఎస్‌సీఐ సాంకేతిక సహకారంతో బీఈఈ విశాఖపట్నం, కాకినాడ మరియు బాపట్ల వంటి కొన్ని జిల్లాల్లో విశ్లేషణ నిర్వహించిందని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ షా, జాయింట్ ఎండీ శివ ప్రసాద్ చెప్పారు. కూల్ రూఫ్ టెక్నాలజీ ఉష్ణోగ్రతలను ఎలా చల్లగా చేసిందో స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఉదాహరణకు, సామర్లకోట వంటి ప్రదేశాలలో పైకప్పు క్రింద ఉష్ణోగ్రత 9 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర చల్లగా ఉంటోందని తెలిపారు. అయితే వెల్లంకిలో పైకప్పు ఉన్న ఇళ్లకు 4 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర చల్లగా ఉంటుందన్నారు. వెల్లటూరులో చల్లని పైకప్పుతో ఉష్ణోగ్రలు 11 డిగ్రీల సెంటీగ్రేడ్ మేర చల్లగా ఉన్నాయనివివరించారు. కూల్ రూఫ్ టెక్నాలజీతో మరింత చల్లగా ఇళ్లను ఉంచుకునే అవకాశం ఉందని ప్రాక్టికల్‌గా నిర్ధారణ అయిందన్నారు.

### ఇదో బెంచ్ మార్క్

లక్షలాది గృహాల కోసం ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రాజెక్ట్‌ను చేపట్టడం ద్వారా ఏపీ ప్రభుత్వం ఒక బెంచి మార్క్‌ను సెట్ చేసిందని బీఈఈ కార్యదర్శి మిలింద్‌డియోరా ప్రశంసించారు. ఇది నిరుపేదలు స్థిరమైన జీవన పరిస్థితులను అలవర్చుకోవడం కోసం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన అరుదైన కార్యక్రమమని కొనియాడారు. నిరుపేదల ఇళ్లలో ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా వారి జీవితాలను మెరుగుపరచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడుతుందన్నారు.

# శ్రీశైలం విద్యుదుత్పత్తి.. ఎడారిగా రాయలసీమ

- వెంటనే ఆపండి
- కరువు ప్రాంతాల్లో సాగు, తాగు నీటి కష్టాలు
- కృష్ణా బోర్డుతో పాటు సీఎం జోక్యం చేసుకోవాలి
- రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆందోళన



**అమరావతి, ఆంధ్రప్రభ :** శ్రీశైలం జలాశయం నుంచి నిబంధనలకు విరుద్ధంగా నీటిని తోడేస్తూ జలవిద్యుదుత్పత్తి చేయటం వల్ల రాయలసీమ ఎడారిగా మారుతుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాలలో కార్యాలయంలో ఆదివారం సాధన సమితి కార్యవర్గం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేసి శ్రీశైలంలో జల విద్యుదుత్పత్తిపై చర్చించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ, రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కాలం గడిపినట్టు కృష్ణా నీళ్ళు లేక రాయలసీమ జిల్లాలు అల్లాడి పోతుంటే ప్రజా ప్రతినిధులు ఆ ఊసే పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో ప్రస్తుతం 861 అడుగులలో 119 టీఎంసీల నీరు ఉంది.. శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగులు స్థాయి కంటే దిగువకు తగ్గితే పోతిరెడ్డిపాడు నుంచి నీళ్ళు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. శ్రీశైలం నీళ్లతో కుడి, ఎడమ గట్ల పవర్ హౌస్‌ల ద్వారా యధేచ్ఛగా కొనసాగుతున్న విద్యుదుత్పత్తి రాయలసీమకు శాపంగా మారే అవకాశముంది.. ప్రతి రోజు సగటున విద్యుదుత్పత్తి కోసం 25 వేల క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. కాల్వల ద్వారా 14 వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌కు వచ్చి చేరే నీటి పరిమాణాన్నీ, వినియోగిస్తున్ననీటిని పరిగణనలోకి తీసుకుంటే శ్రీశైలం రిజర్వాయర్ లో నీటి స్థాయి 854 అడుగులకు చేరడానికి మరో వారం రోజుల సమయం పడుతుంది.. వారం రోజుల్లో కాలువ ద్వారా రాయలసీమ రిజర్వాయర్లకు 7 టీఎంసీలకు మించి నీరు తీసుకునే అవకాశం లేదని దశరథరామిరెడ్డి వివరించారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన కర్నూలు పశ్చిమ ప్రాంత, అనంతపురం జిల్లా చెరువులకు, రిజర్వాయర్లకు నీరందించే హంద్రీనీవా నుండి నీటిని ఎత్తిపోయకపోవడం ఆందోళన కలిగిస్తుంది.. తక్షణం హంద్రీనీవా ద్వారా నీటి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తక్షణం శ్రీశైలం నుంచి విద్యుదుత్పత్తిని నిలుపుదల చేసి రాయలసీమ అవసరాలకు వినియోగించాలన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ 854 దిగువ నుంచి కూడా కోస్తా, రాయలసీమ అవసరాల కోసం నీటిని వినియోగించుకునే వీలుంది.. ఆ వెసులుబాటు రాయలసీమకు లేదన్న సంగతిని గుర్తెరగాలన్నారు. ఈ విషయంలో కృష్ణా బోర్డు తక్షణం జోక్యం కల్పించుకుని విద్యుదుత్పత్తి నిలుపుదలకు ఆదేశాలు జారీ చేయాలనీ, ఈ మేరకు తాము బోర్డుకు లేఖ రాశామని తెలిపారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. రివర్స్ బుల్ టర్బైన్స్ ద్వారా నీటిని శ్రీశైలం రిజర్వాయర్ లోనికి తిరిగి తోడే అవకాశాలుంటేనే విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షుడు వై.ఎన్.రెడ్డి, ఏరువ రామచంద్రారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, పర్వేజ్, ఏరువ రామిరెడ్డి, పట్నం రాముడు, నిట్టూరు సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా మల్టీపర్పస్ గోడౌన్లు

- 500 నుంచి 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం
- రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానం
- వేగంగా మొదటి దశ నిర్మాణ పనులు
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి



**అమరావతి, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలో ప్రతి సచివాలయం పరిధిలో 500 నుండి 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మల్టీపర్పస్ గోడౌన్లను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి తెలిపారు. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం జట్ల కొండూరు గ్రామంలో రూ. 10 కోట్ల వ్యయంతో నిర్మించిన 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వేర్ హౌసింగ్ గోడౌన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకాని మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశ గోడౌన్‌ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మొదటి దశ పూర్తి కాగానే రెండవ దశ నిర్మాణాలు ప్రారంభిస్తామని తెలిపారు.

అన్ని రకాల పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు వీలుగా వేర్ హౌసింగ్ గిడ్డంగులనూ, ప్రాథమిక సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్)ను రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో ఆర్బీకేలు బ్యాంకింగ్ వ్యవస్థలుగా పని చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా అగ్రి ఫండ్ తీసుకువచ్చి గోదాములను నిర్మిస్తు న్నాం.. తారు రోడ్లు, డ్రైయింగ్ ప్లాట్ ఫామ్ తదితర వసతులు కల్పిస్తున్నా మన్నా రు. పసుపు క్వింటా ధర 6 వేలు కు తగ్గినప్పుడు గోదాముల్లో నిల్వ చేసుకోవటం ద్వారా క్వాంటా 11 వేలు ధర పలికినప్పుడు అమ్ముకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కంతనాథరెడ్డి, రీజినల్ మేనేజర్ రామయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేంద్ర, డిప్యూటీ ఇంజనీర్ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రూప్-2 పరీక్షల రీ షెడ్యూల్!

- నవంబర్2,3 తేదీల్లో నిర్వహణ
- టీఎస్‌పీఎస్‌సీ వెల్లడి
- కొత్త తేదీలతో షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** గ్రూప్-2 పరీక్షా తేదీలను రీ షెడ్యూల్ చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. వచ్చే నెల నవంబరు 2, 3 తేదీల్లో పరీక్షలను నిర్వహించబోతున్నట్లు కొత్త తేదీలను ప్రకటించింది. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రూప్-2 పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్-2 పరీక్షలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో తెలంగాణ వ్యాప్తంగా గ్రూప్-2 పరీక్షలను నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ నిర్ణయించింది. ఈ మేరకు షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. అయితే ఆ తేదీల్లో వరుసగా ఇతర పోటీ పరీక్షలు కూడా ఉండడంతో గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు, పలుపార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈ నెల 29, 30 తేదీల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు ప్రభుత్వానికి విన్నవిస్తూ ఆందోళనలు కూడా చేశారు.

ఈ నేపథ్యంలో గ్రూప్ -2 అభ్యర్థుల విన్నపంపై తెలంగాణ సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. పరీక్షను వాయిదా వేయాలని, తదుపరి తేదీలను ఖరారు చేయాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. శనివారమే టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బీ జనార్దన్ రెడ్డి, సెక్రటరీ అనితా రామచంద్రన్‌తో సీఎస్ సమావేశం నిర్వహించారు. పరీక్ష వాయిదా, కొత్త తేదీల ప్రకటన తదితర అంశాలపై చర్చించారు. ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయంలో చైర్మన్ జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో కమిషన్ సమావేశం జరిగింది. టీఎస్‌పీఎస్సీ సెక్రటరీతోపాటు సభ్యులు పాల్గొన్నారు. గ్రూప్-2 పరీక్షకొత్త తేదీలపై కసరత్తు నిర్వహించారు. ప్రస్తుత పరీక్ష తేదీకి, కొత్త పరీక్ష తేదీకి మధ్య కనీసం రెండు నెలల సమయమైనా ఇవ్వాలని కమిషన్ భావించింది. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నవంబర్ 2, 3 తేదీల్లో పరీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ అనితా రామచంద్రన్ ప్రకటించారు. రెండు రోజులు.. రోజుకు రెండు సెషన్లలో పరీక్ష జరుగుతుందని వెల్లడించారు. పరీక్షకు వారంరోజుల ముందు నుంచి వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణలో గ్రూప్-2 కేటగిరీ కింద 18 విభాగాల్లో 783 ఉద్యోగాల భర్తీకి గతేడాది నవంబర్ 29న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు.

# ఏపీలో మాదిరిగా బీసీ విద్యార్థుల ఫీజులు చెల్లించాలి

- సీఎం కేసీఆర్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** కాలేజీ, ఇంజనీరింగ్, ఇతర ఉన్నత చదవులు చదివే బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. బీసీల మొత్తం ఫీజులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో విద్యార్థులు చదవులు మానేస్తు న్నారని ఆయన పేర్కొన్నారు. ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఫీజులు ఇవ్వాలన్నారు. 2008లో అప్పటి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీసుకురావడంతో లక్షలాది మంది పేద బీసీ విద్యార్థులు ఉన్నత చదవులకు ఎంతో ఉపయోపడిందన్నారు. ఇంజనీరింగ్ కోర్సుకు రూ. 35 వేలు, ఎంసీఏ, ఫార్మాసీ కోర్సులుకు రూ. 27 వేలు చెల్లిస్తు న్నారని, కానీ ప్రయివేట్ కాలేజీల్లో అంతకంటే ఎక్కువగా ఫీజులు ఉండటంతో మిగతా డబ్బులను చెల్లించలేని విద్యార్థులు విద్యను మానేస్తున్నారని సీఎంకు రాసిన లేఖలో ఆర్. కృష్ణయ్య పేర్కొన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చెల్లించిన విధంగానే.. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన ఏపీలో జగన్ ప్రభు త్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ మైనార్టీ లకు పూర్తిగా ఫీజులు చెల్లిస్తున్నా రని, అదే జాబితాలో బీసీ విద్యార్థులను కూడా చేర్చాలన్నారు. హిందూ బీసీలకు పూర్తి ఫీజులు ఇవ్వకపోవడంతో పేద వారు క్రిష్టియన్ మతంలోని మారుతున్నారని, ఇది హిం దూ మతానికి సవాల్‌గా మారుతుందని హెచ్చరించారు.

# ఉజ్వల భవిష్యత్‌కు క్రమశిక్షణే పునాది



**అమరావతి, ఆంధ్రప్రభ:** నైతిక విలువలు, క్రమశిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, సాంకేతిక విద్యా శిక్షణా సంస్థ చైర్మన్ చదలవాడ నాగరాణి అన్నారు. విద్యార్థులు భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి చేయాలన్నారు. పాలిటెక్నిక్ విద్యలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆదివారం కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు లోని ఎఎఎన్ఎం, వివిఆర్ఎస్ఆర్ పాలిటెక్నిక్‌లో రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ శేషాద్రిరావు స్మారక అవార్డులను ఆమె అందచేశారు.

ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతికను అలవరుచుకోవాలనీ, లేకపోతే పోటీ ప్రపంచంలో వెనకబడి పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నామని, తమ సిబ్బంది అంకిత భావం వల్లే అగ్రస్థానం సాధ్యమైందని వివరించారు. కార్యక్రమంలో భాగంగా 2020, 2021, 2022, 2023 విద్యాసంవత్సరాలకు సంబంధించి పాలిటెక్నిక్ విద్యలో రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచిన విద్యార్థులు సుంకర అశాలక్ష్మి, మానేపల్లి లహరి జయసాయి, బుద్దా రాజశేఖర్, మచ్చా వెంకట దేదీప్యలకు నాగరాణి నగదు బహుమతి, ప్రశంశా పత్రాలను అందించారు. అదే క్రమంలో కమీషనర్ సెల్ఫ్ ఫైనాన్సింగ్ పాలిటెక్నిక్ విద్యలో వరుసగా 2020, 2021, 2022, 2023 విద్యాసంవత్సరాలకు అగ్ర స్థానంలో నిలిచిన బత్తు హేమలత, చినగంగారి వైభవి, పర్వతనేని నిహారిక, నెల్లూరి సాయి పవన్ ఆదిత్యలకు నగదు, ప్రశంసా పత్రాలు అందించారు.

# పీజీ మెడికల్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి రేపటి వరకు వెబ్ ఆప్షన్లు

**వరంగల్, ప్రభన్యూస్ ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలల్లో సీట్ల భర్తీకి ప్రక్రియ మొదలైంది. తొలివిడత కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేసేందుకు వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. పీజీ వైద్య సీట్ల భర్తీకిగాను ఈనెల 15 వరకు మొదటి విడతవెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ ప్రకటించింది. దరఖాస్తు ప్రక్రియ ముగియడంతో మొదటి విడత వెబ్ ఆప్షన్లు కాళోజీఆరోగ్య వర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. యూనివర్సిటీ పరిధిలోని పీజీ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిపికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ఈనెల 13న ఉదయం 8 నుంచి 15న రాత్రి 8 గంటల వరకు తుది మెరిట్ జాబితాలో అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, మెరిట్ జాబితా అదేవిధంగా సీట్ల ఖాళీల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. మరింత సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను చూడాలాలని యూనివర్సిటీవర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

# పంచాయతీ నిధులపై ఆంక్షలు?

- ఆర్థిక సంఘం నిధులున్నా విడుదల కష్టమే
- పాత బిల్లులు జాప్యం.. కొత్త పనులకే చెల్లింపు
- క్లాప్ మిత్రలకు జీతాలు

**అమరావతి,ఆంధ్రప్రభ :** గ్రామ పంచాయతీ లకు విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధుల విడుదలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ మేరకు ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు వచ్చినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల అభివృ ద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులపై రాష్ట్రం పెత్తనం చేయడంపై రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు మండిపడుతున్న పరిస్థితి వుంది. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేయగా వాటిని ప్రభుత్వం తొలుత పంచాయతీలకు ఇవ్వలేదు. రాష్ట్రవ్యాప్తంగా సర్పం చ్‌లు ఆందోళనలు చేపట్టడంతో ప్రభుత్వం 40 శాతం మేర విద్యుత్ చార్జీలకు మినహాయించుకొని మిగిలిన నిధులను పంచాయతీ ఖాతాల్లో జమ చేసింది. అలా జిల్లాకు రూ.30 నుంచి 50 కోట్ల వరకూ వచ్చాయి. అయితే వా టిని గతంలో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించ కుండా పలు ఆంక్షలు విధించినట్లు సమా చారం. తాజాగా పంచాయతీల్లో చేపట్టే పనులకు తీర్మానం చేసిన తర్వాత నిధులు డ్రా చేసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికా రులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పటికే అప్పులు తెచ్చి చేసిన పనుల తాలూకా బిల్లులు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. కొన్ని ప్రాంతాల్లో పాతబిల్లులు చేయాలంటూ పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిళ్లు పెరగడంతో తట్టుకోలేక వారు వాస్తవ విషయాలను చెప్పుండటంతో సర్పంచ్‌లు ఆందోళనకు గురవుతు న్నారు. మరోవైపు గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న క్లాప్‌మిత్రలకు ఆరునెలలుగా జీతాలు ఇవ్వలేదు. జిల్లావ్యాప్తంగా సుమారు 2,500మంది క్లాప్ మిత్రలు పనిచేస్తుండగా ఒక్కొక్కరికి నెలకు రూ.6వేల చొప్పున చెల్లించాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం వచ్చిన ఆర్థికసంఘం నిధుల నుంచి క్లాప్‌మిత్రలకు జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శులకు ఉన్నతాధి కారులు మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. దీంతో ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో ఉన్న నిధులు వారి జీతాలకు డ్రా చేస్తే, ఇక తమ బిల్లుల పరిస్థితి ఏమిటో అర్థం కాక సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులపై రాష్ట్రప్రభుత్వం పెత్తనం చేయడం, ఆ నిధులను దారిమళ్లించడాన్ని వ్యతిరే కిస్తూ బీజేపీ రాష్ట్ర కమిటీ గతవారం రాష్ట్రవ్యాప్త ఆందోళన చేసింది.రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ఎదుట ధర్నాలకు దిగింది. బీజేపీ చేపట్టిన ధర్నాకు జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ కూడా సంఘీభావం ప్రకటించడం జరిగింది.




### స్పష్టత కరువైన పంచాయతీల నిధులు

పంచాయతీల నిధుల విషయంలో ఇప్పటికీ స్పష్టత కరువైంది. రాష్ట్రం నుంచి గత రెండేళ్లలో పంచాయతీలకు రూ.379 కోట్లు మాత్రమే వచ్చాయని సర్పంచులు చెబుతున్నారు. ఈ ఏడాది రూ.336 కోట్లకు ప్రొసీడింగ్స్ ఇచ్చినా ఇప్పటివరకు జమకాలేదు. దీనిపై సర్పంచులు ఆగ్రహంతో ఉన్నారు. రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతున్నారు. 2019లో ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తరువాత మొత్తం రూ.7186 కోట్లు నిధులు కేటాయించారు. వాటిల్లో రూ.5930 కోట్లు విడుదల చేశారు. కానీ పంచాయతీలకు ఆ నిధులు జమ కాలేదు. ఖాతాల్లో వేసినట్లే వేసి వెనక్కు తీసుకు న్నారు. పంచాయతీ తీర్మానం లేకుండా సర్పంచుల సంతకం లేకుండా నిధులు వెనక్కు తీసుకోవడం సరికాదని సర్పం చ్‌లు చెబుతున్నారు. గత రెండేళ్లలో కేవలం రూ.379 కోట్లే పంచాయతీలకు ఇచ్చారు.

# ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లో పొగలు

**కాజీపేట,ప్రభన్యూస్:** సికింద్రా బాద్ రైల్వే స్టేషన్ నుంచి తెల్లవారు జామున విజయవాడకు బయల్దేరిన ఇంటర్ సిటీ ట్రైన్‌కి రెప్పపాటులో ప్రమాదం తప్పింది. రైలు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ స్టేషన్ వద్దకు చేరుకోగానే పొగలు రావడాన్ని గమనించారు. ట్రైన్‌లో పొగలు రావడంతో గమనించిన ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు అప్రమత్తమై వెంటనే రైల్వే సిబ్బంది స్టేషన్ ఘన్‌పూర్‌లో పది నిమిషాల పాటు రైలును నిలిపి వేసి పూర్తిస్థాయిలో పరిశీలించి ఫైబర్ బ్రేకులు కావడంతో బ్రేక్ లైనర్లలో పట్టుకోవడం వలన రైలు రన్నింగ్‌లో ఉండడంతో పొగలు వచ్చాయని, ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు నిర్ధారించుకున్న అనంతరం స్టేషన్ ఘన్‌పూర్ నుండి రైలు యధా విధిగా బయలుదేరింది.


## Balaji Agro Oils Limited

(CIN: L15143AP1994PLC017454)

నమోదిత కార్యాలయం: 74-2-19, ఓల్డ్ చెక్‌పోస్ట్ సెంటర్, కృష్ణానగర్, విజయవాడ-520 007

30 జూన్, 2023 తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్ అలోన్ ఆడిట్ చేయని ఫలితాల యొక్క నివేదిక

రూ.లక్షలలో

| క్ర. సం. | వివరములు | ముగిసిన 3 నెలలు 30.06.2023 ఆడిట్ చేయనివి | ముగిసిన 3 నెలలు 30.06.2022 ఆడిట్ చేయనివి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి రాబడి | | | |
| | ఎ) కార్యకలాపాల నుండి రాబడి (నికరం) | 3981.56 | 5886.94 | 14302.32 |
| | బి) ఇతర ఆదాయం | 16.07 | 29.77 | 355.41 |
| | మొత్తం రాబడి | 3997.63 | 5916.71 | 14657.73 |
| 2 | వ్యయాలు : | | | |
| | ఎ) వినియోగించిన మెటీరియల్స్ యొక్క వ్యయం | 3661.93 | 4773.11 | 12072.50 |
| | బి) స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క కొనుగోళ్ళు | 4.85 | 153.07 | 359.44 |
| | సి) పూర్తి చేసిన సరుకులు, పురోగతిలో ఉన్న పని మరియు స్టాక్ ఇన్ ట్రేడ్ యొక్క ఇన్వెంటరీలలో మార్పులు | -123.63 | 348.21 | -211.30 |
| | డి) ఉద్యోగుల ప్రయోజన వ్యయాలు | 81.42 | 99.60 | 420.96 |
| | ఇ) ఆర్థిక ఖర్చులు | 43.36 | 42.90 | 160.38 |
| | ఎఫ్) తరుగుదల మరియు అమార్టైజేషన్ వ్యయాలు | 32.45 | 35.23 | 143.76 |
| | జి) ఇతర వ్యయాలు | 337.24 | 454.24 | 1593.97 |
| | మొత్తం వ్యయాలు | 4037.62 | 5906.36 | 14539.71 |
| 3 | లాభం మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు | -39.99 | 10.35 | 118.02 |
| 4 | మినహాయింపదగిన ఐటంలు | 0.00 | 0.00 | 0.00 |
| 5 | లాభం అసాధారణ ఐటంలు మరియు పన్నుకు ముందు | -39.99 | 10.35 | 118.02 |
| 6 | అసాధారణ ఐటంలు | 0.00 | 0.00 | 0.00 |
| 7 | లాభం పన్నుకు ముందు | -39.99 | 10.35 | 118.02 |
| 8 | పన్ను వ్యయాలు : | | | |
| | ప్రస్తుత పన్ను | 0.00 | 0.00 | 25.39 |
| | వాయిదా పన్ను | 0.00 | 0.00 | 6.27 |
| | మొత్తం పన్ను వ్యయాలు | 0.00 | 0.00 | 31.66 |
| 9 | నికర లాభం / కొనసాగుతున్న కార్యకలాపాల నుండి ఐఓఎస్‌జి | -39.99 | 10.35 | 86.36 |
| 10 | లాభం / నష్టం నిలిపివేసిన కార్యకలాపాల నుండి పన్నుకు ముందు | 0.00 | 0.00 | 0.00 |
| 11 | నిలిపివేసిన కార్యకలాపాల యొక్క పన్ను వ్యయం | 0.00 | 0.00 | 0.00 |
| 12 | నికర లాభం / నష్టం నిలిపివేసిన కార్యకలాపాల నుండి పన్ను తరువాత | -39.99 | 10.35 | 86.36 |
| 13 | లాభం / నష్టం కాలానికి మైనారిటీ వడ్డీకి ముందు | -39.99 | 10.35 | 86.36 |
| 14 | అనుబంధాల యొక్క లాభం / నష్టం యొక్క వాటా | 0.00 | 0.00 | 0.00 |
| 15 | మైనారిటీ వడ్డీ యొక్క లాభం / నష్టం | 0.00 | 0.00 | 0.00 |
| 16 | కాలానికి నికర లాభం / నష్టం | -39.99 | 10.35 | 86.36 |
| 17 | ఇతర సమగ్ర ఆదాయం | | | |
| | ఐటంలు లాభం & నష్టానికి తిరిగి వర్గీకరించబడవు (ఎ) డిఫైన్డ్ బెనిఫిట్ ప్లాన్స్ యొక్క రీమెజర్‌మెంట్ | 0.00 | 0.00 | 0.00 |
| | ఐటంలకు సంబంధించిన పన్ను పి & ఎల్ నకు వర్గీకరించబడదు | 0.00 | 0.00 | 0.00 |
| 18 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి | -39.99 | 10.35 | 163.57 |
| 19 | ఈక్విటీ వాటా మూలధనం యొక్క వివరాలు : చెల్లించబడిన ఈక్విటీ వాటా మూలధనం | 1057.71 | 1057.71 | 1057.71 |
| | ఈక్విటీ వాటా మూలధనము యొక్క ముఖ విలువ | 10 | 10 | 10 |
| 20 | రిజర్వులు రీ వాల్యుయేషన్ రిజర్వులు మినహా | 1491.56 | 1436.73 | 1536.05 |
| 21 | ప్రతి ఈక్విటీ వాటా ఆర్జనలు | | | |
| 22 | కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల నుండి ప్రతి వాటాకు బేసిక్ ఆర్జనలు / నష్టం | 0.00 | 0.09 | 0.82 |
| 23 | కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల నుండి ప్రతి వాటాకు డైల్యూటెడ్ ఆర్జనలు / నష్టం | 0.00 | 0.09 | 0.82 |

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు సెగ్మెంట్ వారీగా రెవిన్యూ, ఫలితాలు మరియు వినియోగించిన మూలధనం

రూ.లక్షలలో

| క్ర. సం. | వివరములు | ముగిసిన 3 నెలలు 30.06.2023 ఆడిట్ చేయనివి | ముగిసిన 3 నెలలు 30.06.2022 ఆడిట్ చేయనివి | 31.03.2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|
| 1 | సెగ్మెంట్ రెవిన్యూ | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 1793.71 | 3258.07 | 9158.61 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 101.16 | 453.15 | 1049.93 |
| | (సి) స్టీల్ డివిజన్ | 26.57 | 410.76 | 706.56 |
| | (డి) రైస్ డివిజన్ | 2456.13 | 2232.65 | 5126.66 |
| | మొత్తం రెవిన్యూ | 4377.57 | 6354.63 | 16041.76 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ రెవిన్యూ | 396.01 | 467.69 | 1739.44 |
| | నికర మొత్తం రెవిన్యూ | 3981.56 | 5886.94 | 14302.32 |
| 2 | సెగ్మెంట్ ఫలితాలు | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | -43.81 | 60.76 | 173.07 |
| | (బి) విద్యుత్ డివిజన్ | -10.84 | -2.32 | -81.42 |
| | (సి) స్టీల్ డివిజన్ | -9.25 | -36.02 | -207.94 |
| | (డి) రైస్ డివిజన్ | 23.91 | -12.07 | 234.31 |
| | మొత్తం | -39.99 | 10.35 | 118.02 |
| | కేటాయించబడని వ్యయం | 0 | 0 | 0 |
| | లాభం పన్నుకు ముందు | -39.99 | 10.35 | 118.02 |
| | పన్ను కొరకు ఏర్పాటు | 0 | 0 | 25.39 |
| | వాయిదా పన్ను | 0 | 0 | 6.27 |
| | నికర లాభం | -39.99 | 10.35 | 86.36 |
| 3 | సెగ్మెంట్ ఆస్తులు | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 3057.67 | 2521.15 | 3506.90 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 1676.87 | 2254.13 | 2012.75 |
| | (సి) స్టీల్ డివిజన్ | 197.74 | 457.20 | 233.12 |
| | (డి) రైస్ డివిజన్ | 2384.84 | 2559.44 | 2093.32 |
| | మొత్తం | 7317.12 | 7791.92 | 7846.09 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ ఆస్తులు | 1258.37 | 1492.96 | 1337.18 |
| | నికర సెగ్మెంట్ ఆస్తులు | 6058.75 | 6298.96 | 6508.91 |
| 4 | సెగ్మెంట్ అప్పులు | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 1773.79 | 1296.86 | 2179.21 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 137.12 | 624.44 | 462.16 |
| | (సి) స్టీల్ డివిజన్ | 593.59 | 671.88 | 619.71 |
| | (డి) రైస్ డివిజన్ | 2190.08 | 2634.95 | 1922.47 |
| | మొత్తం | 4694.58 | 5228.13 | 5183.55 |
| | తీసివేయగా: అంతర్గత సెగ్మెంట్ అప్పులు | 1258.37 | 1492.96 | 1337.18 |
| | నికర సెగ్మెంట్ అప్పులు | 3436.21 | 3735.17 | 3846.37 |
| 5 | వినియోగించిన మూలధనం | | | |
| | (ఎ) సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ డివిజన్ | 1283.88 | 1224.29 | 1327.69 |
| | (బి) విద్యుత్ డివిజన్ | 1539.75 | 1629.69 | 1550.59 |
| | (సి) స్టీల్ డివిజన్ | -395.85 | -214.68 | -386.59 |
| | (డి) రైస్ డివిజన్ | 194.76 | -75.51 | 170.85 |
| | మొత్తం | 2622.54 | 2563.79 | 2662.54 |

గమనిక :- (1) 30 జూన్, 2023 తో ముగిసిన త్రైమాసికం కొరకు పైన తెలిపిన ఆడిట్ చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12.08.2023 న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. (2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క క్లాజ్ 33 యొక్క నిబంధనలననుసరించి అవసరమైన విధంగా 30 జూన్, 2023 తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి.

Place: Vijayawada. Date: 12.08.2023

Sd/- (V.Suraj Kumar)
Joint Managing Director